01ATP07F_01ATP07F.qxd 07-03-2023 PM 11:33 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 08 మార్చి 2023 పేజీలు : 04



# బ్రహ్మగరుడ సేవలో భక్తాదులకు దర్శనం ఇచ్చిన శ్రీ మహా విష్ణువు







**కదిరి టౌన్, మార్చి 7 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ది గాంచిన ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా మంగళవారం శ్రీదేవిభూదేవి సమేతుడైన వసంత వల్లభుడు బ్రహ్మ గరుడ సేవపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత యాగశాలలో స్వామివారి నిత్య కైంకర్యములు, మహానివేదన, విశేష పూజలు, మహ నైవేద్యం ఆరగించిన పిమ్మట, శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీహరిని ప్రధాన అర్చకులు, రుత్వికులతోపాటు ఆలయ చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, ఈఓ, కార్యనిర్వహన అధికారి పట్టెం గురు ప్రసాద్‌లు స్వామివారిని బ్రహ్మగరుడ సేవపై ఆశీనులను చేశారు. అనంతరం శ్రీవారు తిరుమాడ వీధులలో విహరించి భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ బ్రహ్మగరుడ సేవలకు ఉభయ దారులుగా కుటాగుళ్లకు చెందిన దేవీ వర్తకులు నారాయణశెట్టి, భార్య రెడ్డమ్మ, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. మంగళవారం కదిరి పుణ్యమి కావడంతో కర్ణాటక, కర్నూలు, కడపలకు చెందిన నరసింహస్వామి, కాపులు, భక్తాదులు స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 70వేల మందికిపైగా భక్తాదులు ఖాద్రీషున్ని దర్శించుకున్నట్లు ఆలయ ఈఓ పట్టెం గురు ప్రసాద్, చైర్మన్ గోపాల కృష్ణలు తెలిపారు. భక్తులకు వసతి సౌకర్యాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిత్యాన్యదానం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమేష్, రాజారెడ్డి, రాజేష్, భరత్, తదితరులుపాల్గొన్నారు.

## జగన్ పాలనంతా అంకెల గారడీనే..!

- నాలుగు రోజుల్లో సమగ్ర వివరాలతో ఓటర్ల జాబితా అందించాలి
- ఓట్ల తొలగింపుపై ఎన్నికల కమీషన్‌కు త్వరలో రెండో పిటీషన్
- ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తీఅయివుంటే 2 లక్షల ఎకరాలకు నీరు
- త్వరలో అన్నివర్గాల సమస్యలపై ప్రత్యక్ష పోరాటాలకు శ్రీకారం
- బూత్ కమిటీ కన్వీనర్ల శిక్షణలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్‌ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్



హాజరైన బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు

**ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త**

సంక్షేమ పథకాల గూర్చి ముఖ్యమంత్రి జగన్ చెబుతున్న లెక్కలకు క్షేత్రస్థాయిలో చేకూరుతున్న లబ్ధికి చాలా వ్యత్యాసం ఉందని జగన్ పాలనంతా అంకెల గారడీనేనని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. మండల పరిధిలోని తన స్వగ్రామమైన పెద్దకౌకుంట్లలో మంగళవారం ఉరవకొండ పట్టణం, మండలం బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్‌లకు ఓటర్ల జాబితాపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాగైనా గెలువాలన్న ఉద్దేశంతో జగన్ ప్రభుత్వం ఓటర్ల జాబితాలను తారుమారు చేస్తోందని వివిధ కారణాలతో అనేక మంది ఓటర్లను తొలగింపులకు తెగబడిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాపై పూర్తీ అవగాహన కలిగి ఉండాలని బూత్‌స్థాయిలో 2019 ఎన్నికల్లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, ప్రస్తుత జాబితాలో ఎంత మంది ఉన్నారు, ఎవరి ఓట్లు తొలగించబడ్డాయి అనే విషయమై క్షేత్రస్థాయిలో పూర్తీ విచారణ చేసి ఫార్మెట్ ప్రకారం సమగ్ర నివేదికను 4 రోజుల్లోపు అందజేయాలని సూచించారు. మండలంలో దాదాపు 1,200 ఓట్లను వివిధ కారణాలతో తొలగించినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని వాటికి సంబంధించిన వివరాలు అందించాలని తద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి రెండవ పిటీషన్ పంపడానికి సిద్ధ చేయడం జరుగుతుందన్నారు. దేశంలో బీజేపీ బూత్ మేనేజ్‌మెంట్ బాగుందని వారు ప్రతి 60 మందికి ఒక పన్నాప్రముఖ్‌ను నియమించి సక్సెస్ అవుతున్నారన్నారు. వచ్చే ఎన్నికలకు సమాయత్తం కావడానికి ఓటర్ల జాబితా, ప్రజా సంబంధాలు చాలా ముఖ్యమని ఇందులో అశ్రద్ధ ప్రదర్శించవద్దన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోవున్న సమయంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు పూర్తీ అయివుంటే నియోజకవర్గంలో నేడు దాదాపు 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదన్నారు. వైసీపీ ప్రభుత్వం సామూహిక బిందు సేద్యంను నిర్వీర్యం చేసిందని కోట్ల రూపాయలు విలువచేసే బిందు సేద్యం పరికరాలు నేడు ఆమిద్యాలవద్ద చూస్తుంటే బాదేస్తుదంన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి కేంద్రీకరించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇతరత్రా సమస్యలు, చేనేత కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, నిరుద్యోగులు, దళితులు ఇన్ని అన్నివర్గాల ప్రజల సమస్యలపైన హంద్రీనీవా కాలువ వెడల్పు, పెండింగ్ పనుల పూర్తీ తదితర అంశాలపై త్వరలో ప్రత్యక్ష కార్యచరణకు దిగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, పార్టీ మండల అధ్యక్షుడు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్లు దేవినేని పురుషోత్తం, రేగటి నాగరాజు, వ్యాసాపురం సర్పంచ్ సీతారాములు, వేల్పుల శ్రీనివాసులు, యర్రగుంట్ల వెంకటేష్, పెద్దముష్టూరు బోస్, నెట్టం రాంబాబు, శ్రీనివాసులు, దేవరాజ్, చల్లా భగవాన్, అల్లాబకాష్, ఖలంధర్, యేళ్ల తిమ్మప్ప, వరప్రసాద్, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అడుగు అడుగున అదే అభిమానం : యం.వి.కి పెరుగుతన్న ఆదరణ



**అనంతపురం, మార్చి7 ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికలలో యం.వి రామచంద్రారెడ్డికి రోజురో జుకు మద్దతు పెరుగుతోంది.. అపుస్మా నేతగా 36 ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో బరిలో దిగిన ఎం.వి రామ చంద్రా రెడ్డికి బడి బడిలోన ఉపాధ్యాయ వర్గం స్వాగతం పలుకు తోంది. **యం.వి** ప్రచారానికి వస్తున్నారని తెలియగానే ప్రభుత్వ ప్రైవే టు ఉపాధ్యాయ వర్గాలు ఎం.వికి దన్నుగా నిలుస్తున్నాయి. పల్లె పట్నం తేడా లేకుండా ఉపాధ్యాయ వర్గాలలో యాం.వి రామచంద్రారెడ్డి గెలుపు తథ్యం అంటూ స్వచ్ఛందంగా ఉపాధ్యాయులు ఎం.వికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.. ఇన్నాళ్లు ఉద్యమ నాయకుల ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలయాపన తప్ప తమ సమస్యల పరిష్కారం కాదన్న చేదు నిజాన్ని గ్రహించిన ఉపాధ్యాయ లోకం మొత్తం భావిస్తోంది.. ఇన్నాళ్లు సంఘాల ముసుగులో కొందరు నేతలు చేసిన ఆర్భాటపు ప్రకటనలతో విసుగు చెందిన ఉపాధ్యాయ వర్గాలు **యం.వి** వైపు మరలడానికి కారణం అవుతున్నాయి.. కరోనా కాలంలోనూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్య హక్కుల పైన చేసిన పోరాట ఫలితాలు **యం.వి** విజయానికి బాటలు వేస్తు న్నాయి.. యంవి రామచంద్రారెడ్డి లాంటి పోరాట పటిమ నిగర్వి కార్యదీక్షాపరుడు అయిన **యం.వి** వైపే మొగ్గుచూపడం తమ భవితకు తామే బాటలు వేసుకున్నట్లు ఉపాధ్యా య వర్గం భావిస్తోంది.. దీంతో యం.వి రామచంద్రారెడ్డి విజయం ఎన్నికల ముందే ఖరారు అయినట్లుగా అత్యంత సన్నిహితుల సమాచారం. నిన్న మొన్నటి వరకు ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్యాలు రెండు మూడు యూనియన్లుగా ఉన్నప్పటికీ ఎంవి రామచంద్రారెడ్డి కోసం యూనియన్లకు అతీతంగా వ్యక్తిగత అజెండాలను పక్కనపెట్టి తమ ప్రతినిధి అని యం.వి రామచంద్రారెడ్డి విజయానికి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రైవేటు ఉపాధ్యాయులు కార్యరంగంలో చురుకుగా కదులుతున్నారు.. ఇప్పటికే అనుస్యంగా 36 సంఘాల పైన ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో రామచంద్రారెడ్డి పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఎవరికి అందనంత దూరంలో టాప్ గేర్‌లో విజయానికి దగ్గరవుతూ దూసుకుపోతున్నారు.. ప్రచారంలో ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయుల మద్దతు చూస్తుంటే యం.వి. రామచంద్ర రెడ్డి గెలుపు ఖాయం అన్నటువంటి సంకేతాలు ఉపాధ్యాయ వర్గాలలో వినిపి స్తున్నాయి. ఎన్నికల తేదీ దగ్గర పడే కొద్ది ఎంవి రామచంద్రారెడ్డి శిబిరంలో విజయం ధీమా పెరుగుతూ పోతోంది.

### గ్లోబల్ సమ్మిట్ విజయవంతంతో

# దేశం చూపు ఏపీ వైపు..!

-ముఖ్యమంత్రి జగన్ సమర్థతకు నిదర్శనమే రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు
-ఎమ్మెల్సీ మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య
-గ్లోబల్ సమ్మిట్ విజయవంతంపై ఉరవకొండలో వైసీపీ సంబరాలు



గ్లోబల్ సమ్మిట్ విజయవంతంపై ఉరవకొండలో కేక్ కోసి సంబరాలు జరుపుకొంటున్న వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

**ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సమర్థతకు నిదర్శనంగానే విశాఖపట్టణంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతమై రాష్ట్రానికి 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి ఎంఓయూలు జరుగగా నేడు దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోందని ఎమ్మెల్సీ మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యాదవ కార్పొరేషన్ ఛైర్మెన్ హరీష్, హస్తకళల కార్పొరేషన్ ఛైర్మెన్ హరిత, ఆర్టీసీ జోనల్ ఛైర్మెన్ మాల్యవంతం మంజుల, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మెన్ లిఖిత, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహమయ్య అన్నారు. గ్లోబల్ సమ్మిట్ విజయవంతంపై మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉరవకొండలో పెద్దఎత్తున వైకాపా శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. నేతలు భారీ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం 352 ఎంఓయూలు చేసుకొందని తద్వారా వివిధ సంస్థలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులను రాష్ట్రంలో పెడుతున్నారని దీనివల్ల 6 లక్షల మందికి ఉద్యోగ కల్పన జరుగనుందన్నారు. విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించిన తరువాత జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంతో విశాఖ పేరు మరోమారు ప్రపంచంలో అగ్రభాగాన నిలిచిందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రావడంలేదని దుష్ప్రచారం చేస్తున్న కొందరికి చెంపపెట్టులా విశాఖ గ్లోబల్ సమ్మిట్ నిలిచిందన్నారు. రాష్ట్రాభివృద్ధి వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని మరోమారు నిరూపణ అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కె.వి.రమణ, టౌన్ బ్యాంకు అధ్యక్షులు సాదు కుళ్లాయిస్వామి, వైసీపీ బీసీ విభాగం, పంచాయతీరాజ్ విభాగాల జిల్లా అధ్యక్షులు సి.పి.వీరన్న, యం.బసవరాజు, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జోగి వెంకటేష్, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

- అభివృద్ధి సంక్షేమ పాలనకు అండగా నిలవండి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, మార్చి 7 ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రరెడ్డిలకు ఓటు వేసి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పాలనకు మద్దతు నివ్వాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతోకలిసి ఎమ్మెల్సీ ఎన్నికలప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ప్రదాన కార్యాలయంతోపాటు జడ్పి ప్రాంగణంలోని పలు కార్యాలయాల్లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి జడ్పి చైర్మన్‌తో పాటు ఉద్యోగులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత పట్టభద్రులు, ఉద్యోగులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలకు మీరు మొదటి ప్రాధాన్యత ఓటు వేయడంతోపాటు మీ కుటుంబంలోని సభ్యులతో ఓటు వేయించాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో సంస్కరణలు తీసుకురావడంతోపాటు ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసం కాకుండా అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి సుపరిపాలనకు శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణల మూలంగా ప్రజలకు సుపరిపాలన అందించడంతోపాటు ఉజ్వల భవిష్యత్తు చేకూరుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం చేసిన అభ్యున్నతి కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని సూచించారు. ప్రచార కార్యక్రమంలో ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్నలతోపాటు నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, అనుబంధ సంఘాల అధ్యక్షులు సైపుల్లా బేగ్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, ఎగ్గుల శ్రీనివాసులు, కొర్రపాడు హుస్సేన్‌పీరా, శ్రీదేవిరెడ్డి, బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్, వైసిపి సీనియర్ నేత అనంత చంద్రారెడ్డిలతోపాటు పలువురునేతలు కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి కళ్యాణం, రథోత్సవం



స్వామివారి రథం లాగుతున్న దృశ్యం



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, మార్చి 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామభక్తుల ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశస్వామి కళ్యాణోత్స వం అంగరంగవైభవంగా జరిగింది. అర్చకులు మంత్రోచ్చారణ నడుమ, మంగళవాయిద్యాలు, మేళతాళాలు, డప్పువాయిద్యాలతో అశేష భక్తులు తిలకిస్తుండగా స్వామివారి కళ్యాణం కమనీయంగా జరిగింది. స్వామివారి కళ్యాణం అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి రథంపై పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లారు. చెన్నకేశవ స్వామి ఆలయం, సిండికేట్ బ్యాంకు, పాతపోలీసుస్టేషన్ మీదుగా వైశ్యవీధిలోకి అటు నుండి తిరిగి తేరుమిద్దె ప్రాంతానికి స్వామివారి రథం చేరుకుంది. స్వామివారి తేరు లాగడానికి అత్యంత భక్తి శ్రద్ధలతో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. స్వామివారిని స్తుతిస్తూ, కీర్తిస్తూ రథోత్స వం అంగరంగవైభవంగా జరిగింది. గ్రామపెద్దలు, భక్తుల సౌకర్యార్థం చల్లని తాగునీరు, మజ్జిగ, అల్పాహారం ఏర్పాటు చేశారు.

## విజయయాత్రను తలపిస్తున్న పాదయాత్ర

- పెద్దారెడ్డి పాదయాత్రకు అనూహ్య ప్రభం'జనం'
- 8 రోజుల్లో 27 గ్రామాలు, 80.9 కి.మీ. పూర్తి..!
- సంకల్పానికి వెల్లువెత్తుతున్న సంఘీభావం



చిన్నా పెద్దా తోడుగా సాగిన పెద్దారెడ్డి పాదయాత్ర

**తాడిపత్రి, మార్చి7, ప్రభాతవార్త**

తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్ద పప్పూరు మండలంలో రెండో విడతగా చేపట్టిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాదయాత్ర విజయయాత్రను తలపిస్తోందని గుంతకల్లు ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. వారం రోజులుగా జన సందోహంతో సాగుతున్న పెద్దారెడ్డి పాదయాత్రకు మంగళవారం ఆయన తన సంఘీభావం తెలిపారు. మండలంలో ఎనిమిదో రోజు చాగల్లు నుంచి ప్రారంభమైన యాత్ర తబ్జుల, సింగనగుట్టపల్లి గ్రామాల మీదుగా చిక్కేపల్లికి చేరుకుంది. 8 రోజులుగా సాగుతున్న ఈ పాదయాత్రలో 80.9 కి.మీ నడిచిన పెద్దారెడ్డి 27 గ్రామాలను చుట్టేశారు. ఆయన పాదయాత్రకు చిన్నా పెద్దా సామాన్య జనంతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, మంత్రుల సంఘీభావం వెల్లువెత్తుతోంది.

### 4 గ్రామాలు..12.5 కి.మీ..!

మంగళవారం పెద్దారెడ్డి పాదయాత్ర చాగల్లు నుంచి తబ్జుల,సింగనగుట్టపల్లి గ్రామాల మీదుగా చిక్కేపల్లి వరకు 12.5 కి.మీ. మేర సాగింది. మహిళలు, చిన్నారులు, పెద్దలు తమ సంఘీభావం తెలుపుతూ ఆయనతో పాటు పాదయాత్రలో పాల్గొనడం విశేషం. గుంతకల్లు ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఈ పాదయాత్రలో పాల్గొని తన సంఘీభావం తెలుపుతూ మీడియాతో మాట్లాడారు. పెద్దారెడ్డి తన పాదయాత్ర ద్వారా ప్రజలకు మరింత చేరువ అవుతున్నారని, గ్రామాల్లోని స్థితిగతులను తెలుసుకోవడానికి ఇది ఎంతో ప్రయోజనకరమని వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి వచ్చి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యేలందరూ కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగానే మా పెద్దారెడ్డికి ఈ పాదయాత్ర ఆలోచన రావడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. పెద్దవడుగూరు, పెద్దపప్పూరు మండలాల్లో పెద్దారెడ్డికి వస్తున్న ప్రజాదరణ, స్పందనను చూస్తుంటే ఇది విజయయాత్రను తలపిస్తోందని ఆయన తెలిపారు. గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో తాడిపత్రి నియోజకవర్గంలో పెద్దారెడ్డి మరోసారి వైసీపీ జెండా ఎగుర వేస్తారనే విషయంలో ఎలాంటి సందేహం లేదని, ప్రజలు కూడా పెద్దారెడ్డిని ఎన్నుకోవడానికి ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలనే ఆలోచన తమలో రేకెత్తించిన పెద్దారెడ్డి అభినందనీయుడని ఆయన తెలిపారు.

### అనూహ్య స్పందన

తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దపప్పూరులో చేపట్టిన పాదయాత్రకు ఆయా గ్రామాల ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. దారి పొడవునా సాగుతున్న ఈ పాదయాత్రలో కూలీలు, ప్రయాణీకులు, విద్యార్థులు,రైతులు పాల్గొని తమ మద్దతును తెలియజేస్తున్నారు. ఆప్యాయత, గౌరవంతో కూడిన పెద్దారెడ్డి చిరునవ్వు, పలకరింపు ప్రజలను బాగా ఆకట్టుకుంటోంది. సింగనగుట్టపల్లి గ్రామానికి చెందిన కొందరు తెదేపా నాయకులు ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. 9వ రోజు పాదయాత్రలో భాగంగా బుధవారం చిక్కేపల్లి నుంచి ప్రారంభమై నామనాకంపల్లి,షేక్‌పల్లి గ్రామాల మీదుగా ధర్మాపురం గ్రామానికి చేరుకోనుంది. గురువారం పెద్దపప్పూరు మండలం కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయండి



గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు ఓటు అడుగుతున్న మాజీ ఎమ్మెల్సీ

మడకశిర టౌన్, మార్చి 7 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపర్చిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కోరారు. మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో టీడీపీ నేతలు పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మడకశిర పట్టణంలో వివిధ పాఠశాలలు, కళాశాలల్లో అలాగే అన్ని కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, సైకోపాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించేందుకు అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మనోహర్, మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కార్యదర్శి పుల్లయ్యచౌదరి, సత్యసాయి జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు రామాంజినేయులు, తేదేపా నాయకులు సుబ్బరాయుడు, అక్కంపల్లి బాబు, సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి, నరేష్, రవి, కిష్టప్ప, నరసింహారెడ్డి, నాగరాజు, మార్కెట్‌బాబు, వెంకట్ రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి




ఓట్లు అభ్యర్థిస్తున్న బిజెపి నాయకులు

అమరాపురం, మార్చి 7 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నగరూరు రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకులు సీహెచ్ హనుమంతరాయ, బిజెపి యూవమోర్చా మండల అధ్యక్షులు ఈరన్న, జిల్లా కిసాన్ కార్యదర్శి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరాయ, బూత్ కన్వీనర్ రత్నమయ్యలు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆగ్రహారం ఉన్నత పాఠశాల, వలస ఉన్నత పాఠశాల, గౌడనకుంట ఉన్నత పాఠశాలలతోపాటు సచివాలయాల్లోని పట్టభద్రులను కలిసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. దేశంలో నరేంద్రమోదీ పాలన ద్వారా అనేక సంస్కరణలు తీసుకోచ్చి భారతదేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

## నరసింహస్వామి జలది ఉత్సవం



జలది ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

అగళి, మార్చి 7 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో వెలసిన నరసింహస్వామికి జలది ఉత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. నరసింహస్వామి దేవాలయాన్ని ఆధునీకరించి రంగులు వేయడంతోపాటు ప్రత్యేకంగా ఉత్సవాలు నిర్వహించారు. స్వామి మూల విరాట్‌లను రంగురంగు పూలతో అలంకరించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## సచివాలయం ఆకస్మిక సందర్శన

అగళి, మార్చి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని హల్లికెర, ఇనగలూరు సచివాలయాలను ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఈఓ ఆర్డి పద్మలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ ఉద్యోగులు వేళకు హాజరై ప్రజల పనులను చేసిపెట్టాలన్నారు. ఈ సచివాలయాల్లో సర్పంచులు ముద్దరాజు, మంజులనటరాజ్, సిబ్బంది ఉన్నారు.



సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ

## ఓటర్లకు స్లిప్పులు పంపిణీ

అగళి, మార్చి 7 ప్రభాతవార్త

ఈ నెల 13వ తేది జరగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లుగా ఉన్న వారికి ఎన్నికల కమిషన్ జారీ చేసిన స్లిప్పులను ఆయా బిఎల్‌ఓలు పంపిణీ చేశారు. మండలంలో 451 మందికి స్లిప్పులను పంపిణీ చేసినట్లు తహశీల్దారు జీలాని, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఆర్‌ఐ గుర్రన్నలు తెలిపారు. ఇక ఐదు మంది ఓటర్లు స్లిప్పులు పొందాల్సి ఉందన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మడకశిర టౌన్, మార్చి 7 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలో ఎంపిడిఓ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం స్ఫూర్తిదాయక వాతావరణంలో ఘనంగా జరిగాయి. మహిళా దినోత్సవం నిర్వహించడం వల్ల సిడిపిఓ నాగమల్లేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓలు నాగమల్లేశ్వరి, పద్మావతిలు మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం మహిళలు మాత్రమే నిర్వహించుకునేది కాదన్నారు. మహిళల హక్కులను గుర్తించడం, వారికి సమాన స్థాయి, సమాన హోదా కల్పించే ఆలోచనను పెంపొందించుకునేందుకు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. భారత రాజ్యాంగం మహిళలు, పురుషులకు సమాన హక్కులు కల్పించిందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ప్రస్తుత ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో తమ చాతుర్యాన్ని చాటుతున్నారన్నారు. భవిష్యత్తులో అన్ని రంగాల్లో మరింత ముందుకు దూసుకెళ్లి దేశ ఖ్యాతిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు అరుణ, శంకరమ్మ, సన్నక్క, కమలమ్మ, లీలావతి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఉషారాణి, జిల్లా కమిటీ సభ్యురాలు పద్మ, ప్రాజెక్టు కోశాధికారి ఆరిఫా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## తేదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయండి

- తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి

గుడిబండ, మార్చి 7 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌మూర్తి

గుడిబండ మండల కేంద్రంలోని లాయర్ శివ కుమార్ ఇంటి ఆవరణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విజయానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు భీమరాజు, లక్ష్మినరసప్ప, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, నజీర్, వెంకటేష్, నాయకులు బూదిపల్లి జయరాం, బాదిపల్లెప్ప, లాయర్ శివకుమార్, శ్రీకాంత్, రామచంద్ర,మాస్‌లు పాల్గొన్నారు.

## వైభవంగా కరిబసవేశ్వరస్వామి గద్దిగ పూజ



విశేష పూజల దృశ్యం, ఫలార పూజ దృశ్యం

అమరాపురం, మార్చి 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వెలసిన శ్రీ కరిబసవేశ్వరస్వామి దేవాలయం నందు వైభవంగా శ్రీ కరిబసవేశ్వర స్వామికి గద్దిక పూజ, ఫలార పూజ, అలాగే శ్రీదేవి అమ్మవారి పారాయణం పాటు భజన కార్యక్రమాన్ని పౌర్ణమి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపకులు ఎండి నాగేంద్రప్ప ఆధ్వర్యంలో పావగడ హరిష్, అడ్డురి ఈరన్నల సమక్షంలో ఆలయ అర్చకులు స్వామి మూలవిరాట్‌కు అభిషేకం మహా రుద్రాభిషేకంతోపాటు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరింపజేసి విశేష పూజలు నిర్వహించారు. శ్రీదేవి పారాయణ పఠనం వీరాపురం తిప్పేస్వామి, బాలేపల్లి మంజునాథ్, కనకనపల్లి హనుమంతరాయ తదితరులచే నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భజన కీర్తనలో పాల్గొని స్వామి విశిష్టతను కొనియాడారు. భక్తుల కష్టాలు తీర్చే కామదేవునిగా శ్రీ కరిబసవేశ్వరస్వామి వెలసినట్లు, ప్రతి అమావస్య, పౌర్ణమితోపాటు సోమవారం విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విచ్చేసి భక్తులకు ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వైభవంగా లక్ష్మినరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పావగడ, మార్చి 7 ప్రభాతవార్త

పావగడ పట్టణ సమీపంలోని కణివే లక్ష్మినరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి రథంపైకి భక్తులు అరటిపళ్లను వేసి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# నమో నారసింహాయ

-వైభవంగా రథోత్సవం -అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

--అన్నదానంతో వెల్లివిరిసిన సేవాభావం



భక్తజనసందోహం నడుమ కదులుతున్న రథం

చిలమత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం కనుమ భూనీల సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి రథోత్సవం వైభవంగా సాగింది. ఉదయం నుండే స్వామివారికి సుప్రభాతసేవతో మొదలు కొని ప్రత్యేక అభిషేకార్చనలతో పూజలు జరిగాయి. శ్రీదేవి, భూదేవిల నడుమ కొలువుదీరిన నారసింహుడు వీధుల గుండా ఊరేగుతూ బ్రాహ్మణ మహిళల గానాలాపాల మధ్య స్వామివారు రథంపైకి కొలువుతీరారు. ముఖ్యంగా యువకులు, భక్తులు నమో నారసింహాయ.. గోవింద గోవింద అంటూ రథాన్ని ఉత్సాహంగా లాగారు. రథోత్సవం తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తడంతో మెయిన్‌రోడ్డు అంతటా కిక్కిరిసి పోయింది. భక్తులకు రాయలసీమ బలిజసంఘం, వేమనరెడ్డి, స్థానిక పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1981-82వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు, స్థానిక వైసిని నాయకులు లక్ష్మినారాయణ, నాగరాజు వారి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ మరియు స్వచ్ఛంధ సేవాకర్తలు విరివిగా అన్నదాన కార్యక్రమాలు, మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేశారు. దీంతో సేవాభావం వెల్లివిరిసింది. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా హిందూపురం రూరల్ సిఐ, చిలమత్తూరు ఎస్ఐ శ్రీనివాసులు బందోబస్తు నిర్వహించారు. రథోత్సవం కార్యక్రమానికి ఎంపి గోరంట్ల మాధవ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్, మాజీ ఎమ్మెల్యే గని, వైసిపి నాయకులు నాగరాజు, లక్ష్మినారాయణ, ఎంపిపి పురుషోత్తంరెడ్డి, ఎంపిటిసిలు, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు రంగారెడ్డి, నందీష్, అంజినప్పతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. రథోత్సవంలో పుట్టపర్తికి చెందిన ఓ వ్యక్తి గాంధీజీ వేషదారణలో అందరిని ఆకట్టుకున్నారు.



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

హాజరైన భక్తులు



## జన ఔషధి దివస్ కార్యక్రమంను పరిశీలించిన డిఎంఅండ్‌హెచ్ఓ



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డిఎంఅండ్‌హెచ్ఓ ఎస్‌వి కృష్ణారెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), మార్చి 07, ప్రభాతవార్త

జన ఔషధి దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పుట్టపర్తి హెల్త్ అండ్ వెల్‌నెస్ కేంద్రం పెడపల్లి గ్రామాన్ని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.వి.కృష్ణారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జన ఔషధి దివస్ కార్యక్రమంలో నిర్వహించు రక్తపోటు, మరియు మధుమేహ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ 30 సవత్సరాలు దాటిన వారు తరచూ రక్తపరీక్షలు చేయించుకొని మధుమేహం, రక్తపోటు లాంటి వ్యాధులను నియంత్రణలో ఉంచుకునేందుకు తగు సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా రోజూ వ్యాయామం, మంచి ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతను పాటించినచో చక్కటి ఆరోగ్యవంతమైన జీవనం గడపేందుకు వీలుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ నగేష్, ఎంఎల్‌హెచ్‌పి రాధా, ఆరోగ్య కార్యకర్త సుస్మిత, ఆశా కార్యకర్తలు పద్మావతి, వాణిబాయి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పి



కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి, ఎఎస్‌పి తదితరులు

కొత్తచెరువు, మార్చి 07, ప్రభాతవార్త

ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్‌తో పాటు మంగళవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రమైన జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లు పరిశీలించి, ఉపధ్యాయులు, పట్టభద్రుల ఓటర్ల కోసం బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తీ చేయాలని అధికారులు ఓటింగ్‌లో ఎలాంటి లోటు పాట్లకు తావు ఇవ్వకుండా చూడాలన్నారు. ఎన్నికలకు పకడ్బందీగా పోలీసుబందోస్తు చేస్తున్నట్లు తెలియజేశారు. వారి వెంట పుట్టపర్తి డిఎస్‌పి యశ్వంత్, తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డి, సిఐ జయనాయక్, ఎస్ఐ కె.ఎం.లింగన్న పాల్గొన్నారు.

## వీల్‌చైర్లు సమకూర్చిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ

పుట్టపర్తిరూరల్, మార్చి 07, ప్రభాతవార్త



వీల్‌చైర్లను అందిస్తున్న దృశ్యం

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీసత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి ఆర్‌టిసి బస్టాండ్ నందు రెండు వీల్‌చైర్లను సమకూర్చారు. వివిధ ప్రాంతాల నుండి ఆసుపత్రికి వచ్చే వృద్దులు, దివ్యాంగులు ఈ వీల్ చైర్లను సద్వినియోగం చేసుకోవాలని రెడ్‌క్రాస్ ఛైర్మన్ జి.శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి జి.బి.విశ్వనాథ్, పిడిఎంఓ డా.కుళ్ళాయప్ప నాయక్, ఆర్‌టిసి డిఎం ఇనాయతుల్లా, డిపిటిఓ మధుసూధన్, బస్టాండ్ కంట్రోలర్ ధనుంజయ, రెడ్‌క్రాస్ మెంబర్లు భయ్యారెడ్డి, డా.కె.రాజు, రెడ్‌క్రాస్ కో ఆర్డినేటర్ బి.రమేష్, ఆర్‌టిసి సిబ్బంది పాల్గొన్నారు.

## కాపుసంక్షేమ సేన అధ్యక్షునిగా బొగ్గరం శ్రీనివాసులు



శ్రీసత్యసాయి జిల్లా కాపు సంక్షేమ సేన నూతన కమిటీ దృశ్యం

పుట్టపర్తిరూరల్, మార్చి 07, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కాపుసంక్షేమ సేన అధ్యక్షుడిగా బొగ్గరం శ్రీనివాసులు ఆ కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ గ్రంధే దివాకర్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు సంజీవ రాయుడు, వర్కింగ్ కమిటీ శ్యాంకుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బలిజలు వెనుకబాటుతనన్ని విద్య, వైద్య, న్యాయ, నిరుద్యోగ, రాజ్యాధికారమే లక్ష్యంగా బలిజలను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. కాపుసంక్షేమ సేన వ్యవస్థాపకులు చెగొండి హరిరామజోగయ్య ఈ నెల 12న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌తో సమావేశం కానున్నారని, రానున్న ఎన్నికల్లో బలిజల సమస్యలను జనసేన పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరి చేవిధంగా కృషి చేయనున్నట్లు తెలియజేశారు. ఈ ఆత్మీయ సమావేశాన్ని విజయవతం చేసేందుకు జిల్లా కమిటీ సభ్యులందరూ కృషిచేయాలని పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గౌరవాధ్యక్షులు దేగల వెంకటనారాయణ, జగదీష్‌కుమార్, నరసింహమూర్తి, రామకృష్ణ, వెంకట రమణప్ప, బాలగంగాధర్, ప్రధాన కార్యదర్శి కుమార్, సంతోష్, రామశేషయ్య, చంద్రశేఖర్, నంజప్ప, మారుతి, కూర్మనాయకులు, అశోక్‌లు పాల్గొన్నారు.

## టీచర్ల ఆత్మస్థైర్యం దెబ్బతీస్తే సహించేది లేదు

- యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి

మడకశిర టౌన్, మార్చి 7 ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు కించపర్చడం కాదు ప్రోత్సహిస్తే సత్ఫలితాలు వస్తాయని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ గుర్తించాలని ఐక్య ఉపాధ్యాయ సంఘం (యూటిఎఫ్) జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి సూచించారు. పర్యటనల పేరుతోఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని కోల్పోయేలా వ్యవహరిస్తే కచ్చితంగా ప్రవీణ్ ప్రకాష్ పర్యటనలను అడ్డుకోవడాలని, బహిష్కరించాలని పిలుపునిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం మడకశిర పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుకలైన ఉపాధ్యాయులు రోడ్డెక్కకుండా చ ఏయడానికే ప్రభుత్వం ప్రవీణ్ ప్రకాష్‌ను పాఠశాల విద్యాశాఖకు తీసుకొచ్చిందని ధ్వజమెత్తారు. విద్యారంగం బలోపేతానికి, సంస్కరణల అమలుకు విశాఖ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర, జిల్లా కోశాధికారి సుధాకర్, గౌరవాధ్యక్షులు భూతన్న, జిల్లా కార్యదర్శిలు నారాయణస్వామి, హరికృష్ణలు, మడకశిర మండల నాయకులు మహాలింగప్ప, నరసింహప్ప, ముద్దగిరియప్ప, జోగన్న, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్‌లదే కీలక బాధ్యత

-డిఆర్‌ఓ కొండయ్య



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ కొండయ్య. పాల్గొన్న మైక్రోఅబ్జర్వర్లు

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 07, ప్రభాతవార్త ప్రతినిధి:

ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్లదే కీలక బాధ్యత ఉంటుందని శ్రీసత్యసాయి జిల్లా డిఆర్‌ఓ కొండయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సాయి అరామం ఫంక్షన్ హాలు నందు ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌పై ఎన్నికల కమీషన్ రూపొందించిన హ్యాండ్ బుక్ చదివి అర్థం చేసుకొని శిక్షణా సమయంలో సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. పోలింగ్‌ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు ఉంటుందని, సూచించిన సమయానికి ఆలస్యం కాకుండా చేరుకోవాలని, 100 మీటర్ల మార్కింగ్ ఏర్పాటుచేసుకోవాలని, పోలింగ్ రోజు ఉదయం 07:00 గంటలకల్లా పోలింగ్ కేంద్రంలో ఏజెంట్ల పాసులు పంపిణీ, సిటింగ్ ఏర్పాట్లు పూర్తీ కావాలని, 8 గంటలకు పోలింగ్ ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ ఉంటుందని, పోలింగ్ నందు ప్రతి అంశాన్ని వీడియో తీయాలని, పోలింగ్ విధుల్లో పాల్గొన్న వారికి పోస్టల్ బ్యాలెట్ ఫామ్ నెంబర్ 12 ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలింగ్‌సామాగ్రి పంపిణీ సమయంలో మీకు గుర్తింపు కార్డు అందజేయడం జరుగుతుందని, ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేయాలన్నారు. చిన్న పొరపాటుకు కూడా తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయినాథ్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 42 మెబైల్ ఫోన్‌లు రికవరీ

-బాధితులకు అందించిన ఎస్‌పి



బాధితులకు సెల్‌ఫోన్‌లు అందిస్తున్న ఎస్‌పి, పోలీస్ అధికారులు

పుట్టపర్తి, మార్చి 07, ప్రభాతవార్త

వివిధ కారణాలతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ చేతుల మీదుగా అందించారు. మంగళవారం దాదాపు 5 లక్షలు విలువ చేసి 42 మొబైల్ ఫోన్‌లను బాధితులకు అందించినట్లు ఎస్పి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, ఇప్పటి వరకు 162 చరవాణిలను పోగుట్టుకున్న వారికి అందజేయడం జరిగిందన్నారు. శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల మొబైల్‌ఫోన్‌లు పోగొట్టుకున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయన్నారు. మొబైల్ పోగొట్టుకున్న బాధితులు 6305800426 నెంబర్‌కు తమ మెబైల్ యొక్క వివరాలను వాట్సాప్‌చేయాల్సిందిగా సూచించారు. వాటి ఆచూకీ లభించిన తరువాత పోలీసులే బాధితులకు సమాచారం చేయడం జరుగుతుందన్నారు. మొబైల్ పొగొట్టుకున్నవారి తమ మొబైల్ తమకు లభించడంతో వారి ఆనందాన్నిచూసి ఎస్‌పితో పాటు, పోలీస్ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, పుట్టపర్తి డిఎస్‌పి యశ్వంత్, సిఐ బాలసుబ్రమణ్యాం రెడ్డి, దిశ సిఐ లక్ష్మన్న, టెక్నికల్ ఆర్ఐ వెంకటేశ్వర్ రావు, క్యాట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ సెంటర్‌ను పరిశీలించిన ఎస్‌పి

పుట్టపర్తి, మార్చి 07, ప్రభాతవార్త



ఎన్నికల సామాగ్రి కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి, ఎఎస్‌పి, అధికారులు

ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. మంగళవారంనాడు జిల్లా కేంద్రమై పుట్టపర్తి చిన్నంపల్లి జడ్పి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎలక్షన్ డిస్ట్రిబ్యూషన్ రూమ్‌ను తనిఖీ చేశారు. పోలీసులు ఎలక్షన్ కమిషన్ నియమనిబంధనలకు లోబడి అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పుట్టపర్తిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ముందస్తుగా, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, డిఎస్‌పి యశ్వంత్, సిఐ బాలసుబ్రమణ్యాం రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

బత్తలపల్లి, మార్చి 7 ప్రభాతవార్త



పట్టుకున్న రేషన్ బియ్యంతో అధికారులు

ప్రజల వద్ద నుండి సేకరించి అక్రమంగా తరలిస్తున్న 25ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని ఎస్ఐ శ్రీహర్ష తమ సిబ్బందితో వెళ్లి పట్టుకున్నారు. మంగళవారం ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మండలంలోని యర్రాయిపల్లి గ్రామంలో ప్రజల వద్ద నుండి సేకరించిన బియ్యాన్ని అక్రమంగా ఆటోలో బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో కాపుకాచి 25ప్యాకెట్ల బియ్యాన్ని సీజ్ చేసిట్లు తెలిపారు. మండలంలోని సంగాల గ్రామానికి చెందిన గుజ్జల శివశంకర్ అనే వ్యక్తి బియ్యాన్ని అక్రమంగా సేకరించి బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తున్నట్లు తమకు విచారణలో తేలిందన్నారు. అనంతరం పట్టుకున్న బియ్యాన్ని రెవెన్యూ సిబ్బందికి అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో సిఎస్‌డిటి శారద, విఆర్‌ఓలు గోవిందరాజులు, సాయిమనోజ్ కుమార్, ఏఎస్ఐ సోమశేఖరమూర్తి, ప్రసాదు, రామలింగమయ్య పాల్గొన్నారు.

## కాటమయ్యక్షేత్రానికి చేరుకున్న ప్రభ

బత్తలపల్లి, మార్చి 7 ప్రభాతవార్త



పెళ్లికొడుకుగా కాటమయ్యస్వామి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

కాటికోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల లో భాగంగా అందంగా అలంకరించిన ప్రభను మంగళవారం రాత్రి భక్తజన సందోహం మధ్య క్షేత్రానికి తీసుకు వచ్చారు. స్వామి మూలస్థానమైన ముష్టూరు గ్రామంలో స్వామి వారిని వివిధ రకాల పూలతో పెళ్లికుమారిడిలా అలంకరించి ఊరేగించారు. అనంతరం ఎద్దు, గుర్రం, ఏనుగు వాహనంపై స్వామిని అలంకరించి పల్లకిలో స్వామి వారిని కాటికోటేశ్వర క్షేత్రానికి తీసుకువచ్చారు. భక్తులు స్వామి వెంట క్షేత్రానికి చేరుకున్నారు. దీంతో క్షేత్రంలో కాటమయ్య నామం మారుమోగింది. గురవయ్యల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి, భక్తులు ఈ సందర్భంగా స్వామివారికి నారికేళాలు సమర్పించారు. గ్రామపెద్ద ఆధ్వర్యంలో వేడుకలు ఘణంగా నిర్వహించనున్నారు. వేడుకలలో ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీహర్షలు తమ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అనంతపురంలో మీ దౌర్జన్యాలు ఏమిటి

### - కోస్తా నుంచి వచ్చి సీమలో తొడకొడతారా..? - ఇలాంటి పోకడలు మంచివి కావన్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

రాష్ట్రం ప్రశాంతంగా.. ఫ్యాక్షన్ గొడవలకు దూరంగా ప్రశాంతంగా ఉన్న సమయంలో ఎక్కడి నుంచో అనంతకు వచ్చి ఇక్కడి నాయకులకు సవాల్ విసరడం ఎవరికి మంచిది కాదని విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న హితవు పలికారు. సోమవారం కోస్తా నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు అనంత నగరం నడిబొడ్డున నిలిచిజిల్లా నాయకులు, మాజీ మంత్రి పరిటాల కుటుంబానికి తొడగొట్టి సవాల్ చేసిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో మంగళవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. జరిగిన సంఘటనను ఖండించారు. సామాజిక మాద్యమాల్లో రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు, విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడం సహజమే అన్నారు. ఇలా అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇద్దరు యువకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుని వారి పార్టీలపై వారికి గల అభిమాన్ని చాటుకున్నారు. అయితే ఇలా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వచ్చి తొడలు కొట్టడం మంచి పద్ధతి కాదన్నారు. తక్షణం ఇలాంటి కార్యకలాపాలకు స్వస్తి చెప్పాలని యువత సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని ఆయన హితవు పలికారు.



రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న

## అపుస్ రాష్ట్ర మహా సభలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నెల్లూరులో నిర్వహించిన రాష్ట్ర మహా సభలు శ్రీ వేంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో మార్చి 5, 6న అపుస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బాలాజీ ఆధ్వర్యంలో కనివిని ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎబిఆర్ఎస్ఎం జాతీయ, రాష్ట్ర నాయకులు, ప్రముఖ వ్యక్తులు పాల్గొని విద్యా వ్యవస్థలో మన అపుస్ కార్యకర్తల సమావేశంలో మన పాత్ర, పాఠశాలల్లో తమ యొక్క విధి తదితర విషయాలను రెండు రోజులపాటు కూలంకుశంగా వివరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కేంద్ర సమాచార శాఖ మంత్రి ఎల్. మురుగన్‌ని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ అనుమతితో, ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు, సిపిఎస్ రద్దు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను, నైతిక విలువలు పెంపొందించే తత్వశాస్త్రాన్ని యూనివర్సిటీ స్థాయిలో బలోపేతం చేయాలని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం ద్వారా సమర్పించగా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబిఆర్ ఎస్ఎం అయ్యార్ వింగ్ వైవి రామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎరి స్వామి, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజేంద్రప్రసాద్, అధ్యక్షురాలు కళ్యాణి, అరవింద్, జూటూరు రమేష్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## తెలుగుశాఖలో అవకాశాలు పదిలం - ఘనంగా స్వాగతం ఉత్సవ వేడుకలు

ఎస్కేయూ, మార్చి 7 ప్రభాతవార్త

.తెలుగు శాఖలో అవకాశాలు పదిలంగా ఉంటాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుశాఖా ధిపతి ప్రొ.బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఎస్కేయూ తెలుగు శాఖలో మంగళవారం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు విభ్భాగాన్ని పూలతో అందంగా అలంకరించి, జూనియర్ విద్యార్థులను పూల బొకేతో స్వాగతం పలికారు. విద్యార్థులు కట్టుబొట్టులతో అలంకరించుకుని ఉత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ప్రొ.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. అమ్మ భాష తెలుగు భాష అని, తెలుగు భాషకు ఆదరణ కచ్చితంగా వస్తుందని విద్యార్థులకు మంచి అవకాశ్శాలు ఉంటాయని, పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణకు విద్యార్థులు నడుం బిగించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కూచి పూడి, భరత నాట్య ంతోపాటు వివిధ పాటలకు విద్యార్థులు వేసిన సెప్టప్పులతో తెలుగు విభాగం దద్దరిల్లింది. ఈలల కేకలతో హోరెత్తి పోయింది. కార్యక్రమంలో ప్రొఫెసర్ నరసింహన్, ప్రొఫెసర్ సదాశివరెడ్డి, డాక్టర్ నానీల నాగేంద్ర, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ జగదీష్, పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





స్వాగతోత్సవ కార్యక్రమంలోని దృశ్యాలు

## భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని గెలిపిద్దాం

### టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారకులు చింతమనేని ప్రభాకర్

శింగనమల, మార్చి 7 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా తెలుగుదేశం బలపర్చిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించి పట్టభద్రుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీల కులు చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రదాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, టూమన్ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరస నాయుడు ఆదేశాల మేరకు పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తరుపున జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్వయంగా పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి టిడిపి ఎన్నికల పరిశీలకులు చింతమనేని ప్రభాకర్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మొదటి ప్రాధాన్యత ఓటు రామ్‌గోపాల్‌రెడ్డికి వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఎం.ఆది నారాయ ణ, బండి పరుశురామ్, బ్యాళ్ల సుదర్శన్, బెస్త అమర్‌నాథ్, శంకరయ్య, సుధాకర్‌నాయుడు, మల్లేష్, కంబగిరి, శ్రీనాథ్, రాజు, చిన్న హేమంత్, శేఖర్, శంకర్, రామాంజి, జీవన్‌కుమార్, అంజి, ఎరిస్వామి, కృష్ణ మూర్తి, కుళ్లాయప్ప, రంగస్వా మి, కుమార్, పుల్లయ్య, సోమప్ప, అమర్‌నాథ్, అంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న చింతమనేని ప్రభాకర్

## నిరుద్యోగ యువత సమస్యలు పరిష్కారానికి కృషి

### - అనంతపురం టిడిపి అ ధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి

.శింగనమల, మార్చి 7 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపర్చిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని పట్టభద్రులు అందరూ ఓటు వేసి గెలిపించాలని నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేస్తారని, అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణ మూర్తి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికల ప్రచారం తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్ల మెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రదాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, నియోజకవర్గ ఎమ్మెల్సీ పరిశీలకులు చింతమనేని ప్రభాకర్, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆదేశాల మేరకు అనంతపురం టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, పెద్ద నాగముని, దండు విజయ్‌కుమార్, చెంద్రా యుడు, కోయగూర పెద్దన్న, దాల్ వీరనారాయణ, ఎరిస్వామి, భయన్న, చిరంజీవి, సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న డేగల కృష్ణమూర్తి

## ఎస్పీ వర్చువల్ సమావేశం

అనంతపురం క్రైం, మార్చి 7 ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల పోలీసు అధికారులకు వర్చువల్ సమావేశం నిర్వహించారు. కర్ణాటకలో చిత్రదుర్గ, బళ్లారి పోలీసు అధికారులతోపాటు అనంతపురం జిల్లా నుంచి ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పాల్గొన్నారు. సరిహద్దు గ్రామాలు, బార్డర్ చెక్‌పోస్టులు, సరిహద్దు గ్రామాల్లో జరిగిన గత ఎన్నికల హింసాత్మక ఘటనలు, ఇరు రాష్ట్రాల కనెక్టివిటీ రహదారులు,మద్యం అక్రమ రవాణా కేసులు, సరిహద్దు గ్రామల్లోని మద్యం దుకాణాలు తదితర విషయాలపై చర్చించారు. ఇరు రాష్ట్రాల పోలీసు అధికారులు సమన్వయంతో పని చేయాలని నిర్ణయించారు.



వర్చువల్ సమావేశం నిర్వహిస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

### ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి - జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి సామల మధు

గార్లదిన్నె, మార్చి 7 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి సామల మధు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు సామల రామాంజినేయులు ఆధ్వర్యంలో మంగళవారం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీని గెలిపించాలని కోరారు. వైకాపా వచ్చినప్పటి నుంచి నిరుద్యోగులకు ఇస్తామన్న క్యాలెండర్ ఇవ్వలేద న్నారు. అరాచక పాలనకు చమరగీతం పాడాలని వారు తెలియజేస్తూ.. ఈ ప్రచార కార్యక్రమాలు చేపటడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతా వెంకట్‌రా ముడు, నాగభూషణం, టోపీవలి, బోయ రాజా, లక్ష్మన్న, నాగరాజు, ఆంజినేయులు, దూద్‌వలి, మహ్మద్ వెంకట్‌రాముడు, పవన్, సిద్దిక్వ, మనోజ్, వెంకట్ నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

### సాయివిజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా హోలీ పండుగ సంబరాలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

.స్థానిక మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో హోలీ పండుగ జరిపించారు. ఇందులోభాగంగా డైరెక్ట ర్లు సి.కరుణాకర్‌బాబు, ఎంపి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్య రామ్ పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే హోలీ అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనవని ఆర్థం హోలీని హోలీకా పూర్ణిమా అని కూడా వ్యవహరిస్తారన్నారు. ఏటా పాల్గుణమాసంలో పౌర్ణమి రోజున వచ్చే ఈ పండుగను హోలీ, కాముని పున్నమి, హోలీ కోత్సవం అని కూడా అంటారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




హోలీ పండుగ నిర్వహిస్తున్న దృశ్యం

## వైభవంగా శ్రీ మలహోబిల లక్ష్మినరసింహస్వామి రథోత్సవం

ఆత్మకూరు మార్చి 7 ప్రభాతవార్త

పంపనూరు సమీపాన కొండపై వెలసిన శ్రీ మలహోబిల లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా మంగళవారం వైభవంగా రథోత్సవం నిర్వహించారు. రథం ముందు పసుపు, కుంకుమ కలిపిన అన్నంతో బలిహరణం చేశారు. పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామి వారి ఉత్సవ మూర్తులను పల్ల కీపై తోడ్కొని వచ్చి రథంపై ఆశీనులను చేశారు .స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవాన్ని ప్రారం భించారు.వేలాది మంది భక్తులు గోవిందనామ స్మరణాల మధ్య శ్రీ మలహోబిల లక్ష్మినరసింహస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగాసాగింది.రథానికి ముందు పండితుల వేద ఘోష, సన్నాయి మేళం,డప్పు వాయిద్యాల మధ్య రథోత్సవం సాగింది. భక్తులు రథ ంపై అరటి, బత్తాయి,మామాడి పళ్ళులు వేసి భక్తిని చాటుకున్నారు.వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రంగడు యాదవ్ బందోబస్తు నిర్వహించారు.



లక్ష్మినరసింహస్వామి రథోత్సవం

### గ్రామాలలో నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించండి - డిపిఎంఓ డాక్టర్ చెన్నకేశవులు

రాప్తాడు,మార్చి 7 ప్రభాతవార్త

ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన (పిఎం- జేఎవై)ను అమ లు చేస్తోందని డిపిఎంఓ డాక్టర్ చెన్నకేశవులు పేర్కొన్నారు. రాప్తాడు మండల పరిధజలోని గాండ్ల పర్తి, జి.కొత్తపల్లి గ్రామాలలో 104 ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ప్రజలతో డిపిఎంఓ మాట్లాడుతూ.. దీర్ఘకాలికమైన, సమస్యతమైన రోగాలకు మందులు కొనలేక ప్రాణాలు పోగొట్టుకుంటున్న నిరుపేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యాల నుకాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం జన ఆరోగ్య యోజన పథకం అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకం కింద ఏటా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు డాక్టర్ శివకృష్ణ, 104 డాక్టర్ శివశంకర్, 104 నోడల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత, జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి, సిహెచ్‌ఓ అర్చన, డేటా ఆపరేటర్ మానస, ఏఎస్ఎం నాగమ్మ, ఎంపిహెచ్ఎ దేవిడ్, ఆశా కార్యకర్తలు, విజయలక్ష్మి, ఓబులమ్మ, ప్రజలు పాల్గొన్నారు.



వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

## వైసీపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### - పట్టభద్రులను అభ్యర్థించిన పామిడి వీరా, లిఖిత

పామిడి, మార్చి 07 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల స్థానం నుండి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైసీపీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ లిఖిత పట్టభద్రులను కోరారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా పాఠశాల, ఎస్.ఆర్.డిగ్రీ కళాశాలలో మంగళవారం అద్యాపకలు, పట్టభద్రులను కలిసిన పామిడి వీరాంజనేయులు, లిఖిత వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలంటూ అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశం లో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధా న్యతను ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందా లంటే పశ్చిమ రాయలసీమ పట్ట భద్రు ల స్థానం నుండి వైసీపీ అభ్య ర్థిగా పోటీ చేస్తున్న వెన్న పూస రవీంద్రారెడ్డితో రాష్ట్రం లోని పార్టీ పట్టభద్రులు, ఉపా ద్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులందరికీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలించాల్సి న అవసరం ఎంతైనా వుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యులు మజ్జిగ రాజశేఖర్, నాయకులు దాసరి కృష్ణ, సుధాకర్, దేవరపల్లి నాగేష్, ఆది నారాయణ, రసూల్, ఓబయ్య, చాకలి రాముడు తది తరులు పాల్గొన్నారు.



వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతున్న పామిడి వీరా, లిఖిత.

## గ్రాడ్యుయేట్ యువత ఆలోచించి ఓటెయ్యండి

### - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, మార్చి 7 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ యువత ఆలోచించి ఓటు వేయాలని మాజీ శాసనసభ్య లు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కోర్టులోని 14 విభాగాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరపత్రాలు అందించి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన, ఉద్యోగులు, ఉపాధ్యా యులకు సంతృప్తికరమైన పిఆర్‌సి, సిపి ఎస్ సమస్యలు, ప్రైవేటు విద్యా సంస్థల సమస్యలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పార్ట్ టైం ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర పరిశీలకులు బోళ్ల సతీష్‌బాబు, చెల్లుబోయిన శ్రీనివాస్, నగరాధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, తలారి ఆదినా రాయణ, దేవళ్ల మురళీ, లాయర్ శ్రీధర్, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, కూచి హరి ప్రసాద్, స్వామి దాస్, గోపాల్ గౌడ్, సుధాకర్ యాదవ్, బొమ్మి నేని శివ, బంగి నాగ, వెంకటేష్, చిరోళ్ల రామాంజినేయులు, లాయర్ నాగన్న, తదితరులు పాల్గొన్నారు.





ప్రచారం నిర్వహిస్తున్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

## అండగా ఉంటాం.. ఆదుకుంటాం

### - వాలంటరీ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వైసీపీ నేతలు

పామిడి, మార్చి 07 ప్రభాతార్త

మండల పరిదిలోని జి.కొట్టాల వాలంటరీ ఏకాంతరెడ్డి కుటుంబానికి వైసీపీ అండగా ఉంటూ ఆదుకుంటుందని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి శోభామధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గత రెండ్రోజుల క్రితం జి.కొట్టాల వాలంటరీ ఏకాంతరెడ్డి తండ్రి హనుమంత్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి శోభా మధుసూదన్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆందోళన చెందవద్దని అండగా ఉంటామని భరోసా కల్పిం చారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆర్.సి. వెంకట్రామిరెడ్డి, ఎన్నారై కుమార్‌రెడ్డి, మూలి నాగేశ్వర్‌రెడ్డి, నక్కా ఓబులేసు, తంబ ళ్ళపల్లి వెంకట్రామిరెడ్డి, ముంటిమడుగు శంకర్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న వైసీపీ నేతలు.

### తెలుగుదేం పార్టీతోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

#### - తెలుగు మహిళా నగర అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డి

అనంతపురం అర్బన్, మార్చి 7 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీతోనే నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు విజయ శ్రీరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ ఆధ్వర్య ంలో మంగళవారం 6వ రోడ్డులో మంగళవారం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్‌రెడ్డికి ప్రచారం చేస్తున్నటువంటి తెలుగుదేశం పార్టీ నగర మహిళ అధ్యక్షురాలు పి.విజయశ్రీ, ఏరియా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, 42వ డివిజన్ అధ్యక్షుడు బోయ రాము, ప్రదాన కార్యదర్శి బాబా ఫకృద్దీన్; రామాంజినేయులు, శ్రీనివాసులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న తెలుగు మహిళా నగర అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డి

### టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి

#### - టిడిపి డాక్టర్ షెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మీప్రసాద్

అనంతపురం అర్బన్, మార్చి 7 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మీప్రసాద్ పట్టభద్రులను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనంతపురం పట్టణ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి సూచనల మేరకు, క్లస్టర్ ఇన్‌చార్జ్ గుర్రం నాగభూషణం సలహా మేరకు ఎమ్మెమల్సీ ఎలక్షన్స్ సందర్భంగా మంగళవారం పశ్చిమ రాయలసీమ టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాల్సి ందిగా అనంతపురం పట్టణం బోయ వీధిలో పట్టభద్రుల ఓటర్లను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా అభ్యర్థించారు.



టిడిపి డాక్టర్ షెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మీప్రసాద్

## గ్రామీణ తపాళా ఉద్యోగుల సమ్మె

శింగనమల, మార్చి 7 ప్రభాతవార్త

అనంతపురం డివిజన్ తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని శింగనమల గ్రామీణ తపాళ ఉద్యోగులు సమ్మెపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం శింగనమల మండల కేంద్రం లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 16, 17 తేదీల్లో జరిగే దేశ వ్యాప్త సమ్మె బ్యానర్ విడుదల చేశారు. తపాళ ఉద్యోగి కామ్రేడ్ నబి మాట్లాడుతూ.. 12, 24, 36 సీనియర్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, అలాగే సబ్ఇ న్స్‌ట్యూట్‌ల జీతాలను వెంటనే చెలి ంచాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని హెల్త్ ఇన్సు రెన్స్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈస మావేశంలో గ్రామీణ తాపాళ ఉద్యోగులు సత్యమూర్తి, బాలకృష్ణరెడ్డి, దీపిక, భాగ్యలక్ష్మి, నరేష్, సాయికుమార్‌నాయక్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



సమ్మె బ్యానర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

### వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి ఓటు వేసి గెలిపించాలి

#### ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు,నాయకులు

అనంతపురం రూరల్, మార్చి 07ప్రభాతవార్త:

పశ్చిమరాయలసీమ పట్టభద్రు ల వైకాపా ఎమ్మెల్సీ వెన్నపూస రవీంద్రరెడ్డికి ఓటు వేచి గెలిపి ంచాలని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు, నాయకుల పట్టభద్రులను కోరారు. మంగళవారం రాప్తాడు నియో జకవర్గంఅనంతరూరల్ మండలంలోని ఉప్పరపల్లి పంచాయితీలో స్థానిక నాయ కులతో కలసి పశ్చిమరాయలసీమ పట్టభద్రుల వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోట్టీ చేస్తున్న వెన్నపూస రవీంద్రరెడ్డికి మద్దతూగా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించి గ్రామంలోని పట్టభద్రులను మొదటీ ప్రాధా న్యత ఓటు వెన్నపూస రవీంద్రరెడ్డికి వేచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులునరసింహులు, వెంకటేష్,రాము, ఆంజినేయులు, శివారెడ్డి,నాగేంద్ర,కె.నరసింహులు,భార్గవ్,పోతన్న తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్

### రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లు తొలగింపు

#### ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు

అనంతపురం రూరల్, మార్చి 07 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయితీలోని ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడకుడదనే ఉద్యశ్యంతో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగించి తగు చర్యలు తీసు కొవడం జరిగిందని సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు తెలిపారు. మంగ ళవారం ఉప్పరపల్లి పంచా యితీకి వచ్చే రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరుకుపోవడంతో పెరిగిన కంప చెట్లను శుభ్రం చేయించడం జరిగిందన్నా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి వచ్చే ప్రజలకు ఎవ రికి రాకపోకలకు సమస్య రాకుండ చూడాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు ఉప్పరపల్లి పంచాయితీకి వచ్చే రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరిగిపోయి గ్రామానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో వాటీని జెసిబితో శుభ్రం చేయించి గ్రామానికి వచ్చే ప్రజల రాకపోకలకు సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిం దన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.



కంప చెట్లను తొలగిస్తున్న దృశ్యం.

### ఆశ్రయ ఆశ్రమంలో పండ్లు పంపిణీ

అనంతపురం కల్చరల్, మార్చి 7 ప్రభాతవార్త

అన్విత బిల్డర్స్ అండ్ డెవలపర్స్ కార్యాలయ ప్రారం భోత్సవం సందర్భంగా మంగళ వారం పవన రుషి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూరల్ పరిధిలోని కాట్నే కాలువలో గల ఆశ్రయ అనాథ ఆశ్రమంలో పండ్లు, అన్నదానం చేశారు. ట్రస్టు అధినేత వీరేంద్ర మాట్లాడుతూ.. అన్విత బిల్డర్స్ కార్యాలయం ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఆశ్రమయ ఆశ్రమంలోని వృద్ధులకు, మహిళలకు పండ్లు, అన్న దానం చేయడం సంతోషంగా ఉందన్నారు. మున్ముందు కూడా తమ చారిటబుల్ ట్రస్టు తరుపున అనేక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఆశ్రమాల్లో ఉంటున్న వారి కోసం మరింత మంది ముందుకొచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోసభ్యులు అలీఖాన్, మహ్మద్ ఆసిఫ్, ఆశ్రయ నిర్వహకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




పండ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

### ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

#### - ఎమ్మెల్సీ ఎ న్నికల నియోజకవర్గ పరిశీలకులు చింతమనేని ప్రభాకర్



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

గార్లదిన్నె, మార్చి 7 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధజలోని పలు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి ఆదేశాల మేరకు పలు గ్రామాలలో తెలు గుదే శం పార్టీ నాయకులు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. శింగనమల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు చింత మనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిడిపి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు ప్రస్తుత ఇన్‌చార్జ్ అంజి, యూనీ తలారి నల్లప్ప, గాలదండ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాసులు, శ్రీనాథ్‌నాయుడు, కేశవరెడ్డి, యువసేన సభ్యులు హరిప్ర సాద్‌రెడ్డి, నాగమోహన్, సాయినాథ్, నరేష్, గోపాల్, నారాయణస్వామి, శీన, తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

04ATP07_04ATP07.qxd 07-03-2023 PM 11:07 Page 1



# కళ్యాణం కమనీయం..వార్షికోత్సవ వైభవం..!


స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


విశేషాలంకరణలోకొలువైన గనాథస్వామి

తాడిపత్రి, మార్చి 7, ప్రభాతవార్త: యాడికి మండలం చందనలో వెలసిన బొలికొండ రంగనాథస్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. వార్షికోత్సవ నిర్వహకులు కాడే లక్ష్మినారాయణ గౌడ్, కాడే శేఖర్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణోత్సవం కమనీయంగా నిర్వహించారు. శోభాయమానంగా అలంకృతులైన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆధ్యాత్మిక భావన పొందారు. మూల విరాట్ రంగనాథస్వామికి సమీప గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఆశీనులైన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామిని గ్రామ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు కాడే శేఖర్ అన్నదానం ఏర్పాటు చేశారు.

# సామాజిక న్యాయ నిర్మాత సీఎం జగన్

## - బిసిలకు వైసీపీ పాలనలో చేస్తున్న సంక్షేమ పాలనను విస్తృత ప్రచారం నిర్వహిస్తా
## - వైసిపి బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్

అనంతపురం సిటీ, మార్చి 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో సామాజిక న్యాయ నిర్మాతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనను కొనసాగిస్తున్నారని వైసీపీ బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్‌గా బిసి రమేష్‌గౌడ్ నియమితులైన సందర్భంగా మంగళవారం పలు సంఘాల బిసి సంఘాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు, నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జడ్పి ప్రాంగణంలోని జ్యోతిరావు పూలేతోపాటు అంబేద్కర్ విగ్రహాలకు బిసి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిసి రమేష్‌గౌడ్‌తోపాటు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న తదితరులకు బొకేలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిసి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం అజెండాగా బడుగు బలహీన వర్గాలు బ్యాక్‌వర్డ్ కాదు బ్యాక్‌బోన్ అని గుర్తిస్తూ రాజ్యాధికార పదవుల్లో బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. తనపై నమ్మకంతో రీజనల్ కోఆర్డినేటర్‌గా నియమించిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలతోపాటు తన ఎన్నికకు సహకరించిన అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితోపాటు పార్టీలోని ప్రజా ప్రతినిధులు, నేతలకు రుణపడి ఉంటానన్నారు. రానున్న ఎన్నికల్లో బిసిలను బలోపేతం చేసి ముఖ్య మంత్రి అమలు చేస్తున్న బిసిల సాధికారతను విస్తృత ప్రచారం నిర్వహించి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిసి సంఘాల నేతలతోపాటు వైసీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసిల నినాదాలతోపాటు బాణాసంచాల పేలుల్లు హోరెత్తించాయి.


ఎమ్మెల్యే అనంతతో కలిసి బిసి రమేష్‌గౌడ్‌ను సత్కరిస్తున్న నేతలు

# పాహిమాం... శ్రీ లక్ష్మినరసింహ

## - కదిరి పున్నమి వేల భక్తులు వేడుకోలు

పుట్టపర్తి మార్చి 07 ప్రభాతవార్త,

పాహిమాం..పాహి.. నమో శ్రీ లక్ష్మినరసింహాయ అంటూ.. భక్తులు స్వామివారిని వేడుకొని ప్రసన్నం చేసుకున్నారు.కదిరి పున్నమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మినరసింహ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నరసింహస్వామీ కాపులు భక్తులు కదిరి పున్నమి వేడుకోలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇళ్ళు, వాకిళ్లు, లోగిళ్లు శుభ్రం చేసుకుని పచ్చతోరణాలతో అలంకరించుకొని ఉపవాస దీక్షలు దాసంగాలు నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం సమీపాన ఎనుములపల్లిలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో తీర్చిదిద్దిన శ్రీ లక్ష్మినరసింహ స్వామి మూలిరాట్లను ఫలం, పుష్పం, కాయ కర్పూరం సమర్పించి ధూపం, దీపం నైవేద్యం గావించారు. రుత్వికులు రాజా స్వామి కుటుంబ సభ్యులు స్వామివారి కైంకర్యాలను అందజేశారు. అదేవిధంగా పుట్టపర్తి మున్సిపాలిటి పరిధిలోని బీడుపల్లి గ్రామంలో వెలసిన నరసింహస్వామి ఆలయంలో కదిరి పున్నమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసీపి అర్బన్ కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు అందజేసి ఏర్పాట్లను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీ లక్ష్మినరసింహస్వామి

# ఎమ్మెల్సీ పోలింగ్ బూత్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

బెలుగుప్ప,

మార్చి 7 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ పోలింగ్ బూత్‌లను పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎన్నికల బూత్‌ను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో పట్టభద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించిన ఓటర్లకు సదుపాయాలను సౌకర్యంగా ఉన్నాయని, వచ్చిన ప్రతి ఓటరును నిలబెట్టకుండా ఓటు వేయించి పంపించాలని సూచించారు. ఓటర్లు వేసే దారిలో ఎమ్మెల్సీకి సంబంధించిన వారికి సూచనలను ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి, కళ్యాణదుర్గం ఏడి యల్లప్ప, తహశీల్దారు ఈశ్వరయ్యశెట్టి, ఆర్ఐ నగేష్ బాబు, ఎస్ఐ రామకృష్ణయ్య, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.


బూత్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

# ఎంయల్‌సి వెన్నపూస రవీంద్రారెడ్డికి ప్రథమ ఓటువేసి గెలిపించాండి మంత్రి ఉషాశ్రీచరణ్

బ్రహ్మసముద్రం,

మార్చి 07 ప్రభాతవార్త,

వైసీపి ఎంయల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలిపించాలంటు ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి, కన్వీనర్ బసవరాజు అధ్యక్షతన మండలంలోని పిల్లలపల్లి, గొంచిరెడ్డిపల్లి గ్రామాలలోని పట్టబద్రులు, ఉపాధ్యాయుల దగ్గరకివెళ్ళీ వైసీపి పట్టబద్రుల ఎంయల్‌సి అభ్యర్తి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎంయల్‌సి ఎంయల్‌సి అభ్యర్తి యంవి రామచంద్రారెడ్డికి ప్రథమ ఓటువేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటీసి ప్రభావతి, సింగల్ విండో జిల్లా డైరెక్టర్ రామాంజినేయులు ప్రసాద్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పాలబండ్ల చంద్రశేకర్, తదితరులు పాల్గోన్నారు


ఎంయల్‌సి ప్రచారం చేస్తున్నదృశ్యం

# ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఉద్యోగులకు ఎంపిక

ఎస్కేయూ,

మార్చి 7 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న చివరి సంవత్సరం ముగ్గురు విద్యార్థులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ డా. ఆర్.రామచంద్ర తెలిపారు. వీరిలో జి.చిరంజీవి 7.25 లక్షల వార్షిక వేతనంతో ఇటెలీపాట్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలోనూ, టి.రాజేష్ 6 లక్షల వార్షిక వేతనంతో టిసిఎస్ కంపెనీలోను, టి.యశ్వంత్ 4.8 లక్షల వార్షిక వేతనం తో మేధా సర్వో ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరిని ఎస్కేయూ విసి రామకృష్ణారెడ్డి అభినందించారు.


ఉద్యోగాలు పొందిన వారిని అభినందిస్తున్న విసి రామకృష్ణారెడ్డి

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

## - ఓటర్లను అభ్యర్తించిన ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

రొద్దం,

మార్చి 7 ప్రభాతవార్త

పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ వైసీపి శ్రేణులు వైసీపీ బలపరుస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు కోసం పటభద్రులను కలిసి ఓటును అభ్యర్థిస్తూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వారం రొద్దం మండల కేంద్రంలోని యంజెబి స్కూల్, కెజిబి స్కూల్, యం. కొత్తపల్లి జెడ్పిహెచ్ స్కూల్, సచివాలయాలు తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, వైసీపీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఓటు హక్కు కలిగిన పట్టభద్రులను కలిసి మొదటి ప్రధాన్య ఓటు ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి ఆఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి. నారాయణరెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతిరెడ్డి, సచివాలయాల సమన్వయకర్త ఆర్‌పి. రవిశేఖర్‌రెడ్డి, రాజారెడ్డి, , కార్యర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు.


ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

# పోలీసు, రెవెన్యూ తదితర ప్రభుత్వ విభాగాల అధికారులతో జెసి సమావేశం

అనంతపురం న్యూటౌన్,

మార్చి 7 ప్రభాతవార్త

జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పోలీసు, రెవెన్యూ తదితర ప్రభుత్వ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టిగా సమన్వయంతో చేపట్టాల్సిన విధులపై దిశ నిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఘట్టంలో భాగంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు, ప్రచారం, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల సందర్భంగా పోలీసుల విధుల గురించి జాయింట్ కలెక్టర్ వివరించారు. డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, గుంతకల్లు ఆర్డిఓ రవీంద్ర, జిల్లాలోని అందరూ డిఎస్పీలు, సిఐలు పలువురు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెసి కేతన్ గార్గ్

# కష్టపడితే సాధ్యం కానిది ఏది ఉండదు.. ఉద్యోగ సాధనలో కఠోర శ్రమ కీలకం - జిల్లా ఎ స్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం న్యూటౌన్,

మార్చి 7 ప్రభాతవార్త

అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా పోలీస్‌శాఖ నిర్వహిస్తున్న రియల్ టైం ఈవెంట్స్ ఉచిత శిక్షణను పర్యవేక్షించి అభ్యర్థుల్లో ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఉత్తేజం నింపారు. కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులు ఎలా శిక్షణ పొందుతున్నారు. తదితర అంశాలపై ఆరా తీశారు. ఈవెంట్స్‌లో అర్హత సాధించేందుకు దోహదపడే పలు మెళకువలు సూచించారు. కానిస్టేబుల్/ ఎస్సై నియామక ప్రక్రియ యావత్తు పారదర్శకంగా నిర్వహిస్తారు. ఎలాంటి సిఫార్సులకు తావు లేదు. కష్టాన్ని నమ్ముకున్న వారికే ఉద్యోగం వస్తుందని తెలియజేశారు. జిల్లా ఎస్పీతోపాటు ఏఆర్ అదనపు ఎస్పీ ఏ.హనుమంతు, ఏఆర్ డిఎస్పీ శ్రీనిసావులు, పలువురు ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

# వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

## - మంత్రి ఉషాశ్రీ చరణ్



ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

కుందుర్పి, మార్చి 7 ప్రభాతవార్త

వైఎష్ఆర్ కాంగ్రెస్ ఫార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. మంగళవారం కుందుర్పి మండలంలోని బెస్తరపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికలప్రచారంను నిర్వహించారు. ఈ నెల 13వ తేది జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో పోటీ చేయనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ వైఎస్ ఆర్‌సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి.రామచంద్రారెడ్డికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# దొంగ ఓట్లతో గెలిచేందుకు వైసిపి యత్నం

## - బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్

హిందూపురం టౌన్, మార్చి 7 ప్రభాతవార్త

పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలిచేందుకు అధికార వైకాపా పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోందని బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ఆరోపించారు. మంగళవారం ఆయన హిందూపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారపార్టీకే అలవాటు అయిన టక్కుటమార విద్యలన్నీ ప్రదర్శించి నిరక్షరాస్యులకు 10వతరగతి, ఇంటర్ చదివిన వారికి ఓటు హక్కు కల్పించారని, ఉపాధ్యాయ ఓటర్ల లో అర్హత లేని వారికి కళాశాలలు లేని వారికే ఓటు హక్కు కల్పించి అడ్డదారుల్లో గెలుపొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్రంలో గతంలో, ప్రస్తుతం అధికారం చేపట్టిన టిడిపి, వైకాపా పార్టీలు కేంద్రం ఇచ్చిన నిధులతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, రైల్వే డబుల్‌లైన్లు, కొత్తగా 32 ప్రాజెక్ట్‌లు వచ్చాయని 33 లక్షల కోట్ల నిధులతో హైవేల నిర్మాణం జరుగుతోందంటే కేంద్ర ప్రభుత్వం చొరవతోనేనన్నారు. అంతేకాకుండా ఆర్థిక పరంగా కేంద్రం రాష్ట్రానికి ఎంతో చేయూతనందిస్తోందని, కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలకు పేర్లు మార్చి రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందన్నారు. రాష్ట్రంలో గృహాలు లేని నిరుపేదలు ఎంతో మంది వున్నారని వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం తాడేపల్లిలో 12 గదుల ఇళ్లు, లోటస్‌పాండ్‌లో 15 బెడ్‌రూంల ఇళ్లు, బెంగుళూరులో 12 ఎకరాల్లో నివాసం, పులివెందులలో 300 ఎకరాల్లో నిర్మాణం చేసుకున్నారని అవన్నీ సరిపోక ఇప్పుడు విశాఖ రుషికొండపై మరో ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశంలో ధనవంతపు రాజకీయ నాయకునిగా జగన్‌మోహన్‌రెడ్డికి పేరుందని ఇంత సంపద ఎలా వచ్చిందంటూ ప్రశ్నించారు. పేద ప్రజలు కూడు, గూడు లేక విలవిల లాడుతుంటే ముఖ్యమంత్రి ఊరికో విలాసం నిర్మించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, అనంతపురం జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ పిడి పార్థసారధి, అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఆదర్శ కుమార్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మేడం వరప్రసాద్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మీడియా సమావేశలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

# టి.డి.పి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి..బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం,

మార్చి 7 ప్రభాతవార్త

ప్రస్తుతం జరగబోతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాలరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిద్దాం అని శింగనమల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణీశ్రీ అన్నారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండలంలోని నీలాంపల్లి గ్రామంలో గ్రాడ్యుయేట్స్ అభ్యర్థుల వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. పట్టభద్రుల ఎక్కడ ఉన్న వచ్చి రాష్ట్ర పునర్నిర్మాణంలో తమ వంతు ప్రయత్నం చేయాలని పట్టభద్రులందరు పాల్గొని ఈ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టిడిపి నాయకులు పసుపుల హనుమంతురెడ్డి, దండువారిపల్లి ఆదినారాయణ, జొన్న రామయ్య, రమేష్ ,రవీంద్ర, ఓబులపతి, రామచంద్ర, వసంత, కదెరెప్ప ,వడ్డెరామాంజి ,జనచైతన్య నగర్ బాబాఫకృద్దీన్, నాగలి ఒగమయ్య, దూదేకుల వన్నూరప్ప తదితిరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీవణీశ్రీ

# పెద్దారెడ్డి పాదయాత్రలో ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, మార్చి 7 ప్రభాతవార్త

తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేపట్టిన ప్రజాసంక్షేమయాత్రలో మంగళవారం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సంఘీభావంగా పాద యాత్రలో పాల్గొన్నారు. గుత్తిలోని గాంధీ చౌక్ నుండి భారీ కాన్వాయ్‌తో తరలివెళ్లిన ఆయన పెద్దపప్పూరు మండలంలో కొనసాగుతున్న పాద యాత్రలో పాల్గొన్నారు. అభివృద్ధి పథకాలు, ప్రజా సంక్షేమం కోసం ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేపట్టిన పాదయాత్రను ఆయన కొనియాడారు. ఈ కార్య క్రమంలో వైకాపా పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్ పిటిసి ప్రవీణ్ కుమార్, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ మల్లయ్య యాదవ్, నాయకులు బేడల వెంకటరాముడు, సుభాష్‌రెడ్డి, యాపర్ల రామసుబ్బారెడ్డి, కౌన్సిలర్ వరదరాజులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.


పాదయాత్రలో సంఘీభావంగా పాల్గొన్న ఎమ్మెల్యే వైవిఆర్

# జిల్లా వక్ఫ్‌బోర్డు డైరక్టర్‌గా కలందర్ ఎన్నిక

## -ఎమ్మెల్యేని మర్యాదపూర్వ కంగా కలిసిన డైరక్టర్‌గా కలందర్


కలందర్‌ను శాలువాతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, మార్చి07, ప్రభాతవార్త:

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీకి చెందిన కలందర్‌ను జిల్లా వక్ఫ్‌బోర్డు డైరక్టర్ గా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన వక్ఫ్ బోర్డు డైరక్టర్ కలందర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా డైరక్టర్ మాట్లాడుతూ పార్టీలో సేవ చేసినందుకే నేడు నన్ను ఎమ్మెల్యే గుర్తించి ఈ పదవిని ఇవ్వడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. పార్టీ నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధితో పాటు వక్ఫ్‌బోర్డు అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.

# సేవాదళ్ జోనల్ ఇంచార్జిగా డి,కె బాబు ఎన్నిక

తలుపుల,

మార్చి 07,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో,కదిరి ఎమ్మెల్యే పి,వి. సిద్దారెడ్డి సహకారంతో సేవాదళ్ జోనల్ ఇంచార్జిగా తలుపుల ఉప సర్పంచ్ డి,కె బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డి,కె.బాబు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీలో నన్ను గుర్తించి బాధ్యతలు అప్పగించినందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందేవిదంగా పార్టీని బలోపితం చేస్తూ నాకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు, అనంతరం ఎమ్మెల్యేని కలసి కృతజ్ఞతలు తెలియచేశారు.


డి,కె.బాబును అభినందిస్తున్న ఎమ్మెల్యే

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విస్తృత ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మార్చి 7 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో ఎల్ఐసి కార్యాలయంలో మంగళవారం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి తరుపున మాజీ ఎమ్మెల్యే, కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి తమ పార్టీ తరుపున నిలబడిన అభ్యర్థికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పెందుర్తి శ్రీనివాసరావు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బండారు మనోహర్ నాయుడు, టిడిపి నాయకులు రాజశేఖర్‌బాబు, డైమండ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కందికుంట

# వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించుకుందాం మండల వైసిపి ప్రజాప్రతినిదులు

బుక్కరాయసముద్రం,

మార్చి 7 ప్రభాతవార్త

వైసిపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థికి వెన్నపూస రవీంద్రారెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని వైసిపి మండల ప్రజా ప్రతినిదులు, మండల నాయకులు గ్రాడ్యుయేట్స్ అభ్యర్థులను ఓటువేయాలని కోరుతు మంగళవారం బుక్కరాయసముద్రం మండలంలోని బొమ్మలాటపల్లి, సంజీపురం, కెకెఅగ్రహారం, వెంకటాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి, ఎంపిపి సునీత, జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి, వైసీపీ నాయకులు చెన్నంపల్లి రాజశేఖర్‌రెడ్డి, పూలనారాయణ స్వామి, ముత్యాలుశీనా, పురుషోత్తం ,బయపరెడ్డి, లక్ష్మినారాయణ, రంగా, చికెన్‌నారాయణ స్వామి, చెదుళ్ళ శ్రీనివాసురెడ్డి, వైస్‌ఎంపిపి రామ్మగోపాల్‌రెడ్డి తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మండల నాయకులు

# పిల్లలకు ఇంటిదగ్గర చదువుకునే వాతావరణం కల్పించండి

## - నైట్ విజన్‌లో విద్యార్థుల తల్లిదండ్రులకు డిఈఓ సూచన


నైట్ విజన్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

నైట్ విజన్‌లో భాగంగా అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరాం మంగళ వారం రాత్రి బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో నైట్ విజన్ కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు పవన్ కళ్యాణ్, పావని, ప్రవీణ్ కుమార్, జాహ్నవి ఇళ్లకు వెళ్లి వారు ఇంటి దగ్గర ఏ విధంగా చదువుతున్నారోనని ఆరా తీశారు. అదే విధంగా వారి నోట్ బుక్ వర్క్ బుక్‌లను తీసి ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. టివిలకు, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి బాగా చదువుకోవాలని సూచించారు. పిల్లలకు ఇంటి దగ్గర చదువుకోవడానికి మంచి వాతావరణం కల్పించాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. అదే విధంగా ఎనిమిదో తరగతి విద్యార్థులు శశాంక్ సిద్ధార్థ, వర్ష కీర్తన ఇళ్లకు వెళ్లి బైజూస్ ట్యాబులను వినియోగిస్తున్నారా లేదా అని ఆరా తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంఓ హరికృష్ణ, ఏపిఓ నారాయణస్వామి పాల్గొన్నారు.

# గ్రంథాలయ పితామహుడి వర్ధంతి

అనంతపురం న్యూటౌన్,

మార్చి 7 ప్రభాతవార్త

జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్.ఎం. ఉమామోహన్‌రెడ్డి విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అధ్యక్షులు మాట్లాడుతూ.. గ్రంథలయ ఉద్యమంలో అయ్యంకి పాత్ర చాలా గొప్పదని, ఆయన గొప్ప సాహితీ వేత్త అని, గ్రంథాలయ సర్వస్వము పత్రికను ప్రారంభించి గ్రంథాలయాలు ఉనికిని చాటిన గొప్ప అయ్యంకి వారి దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎల్ఎం.మోహన్‌రెడ్డి, ఉపగ్రంథాలయ అధికారి వి.సుబ్బరత్నమ్మ, లైబ్రేరియన్‌లు ఇంతియాజ్, హేమామాలిని, రామాంజమ్మ, స్బిబంది, పాఠకులు పాల్గొన్నారు.


వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

# నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అత్తారు

కదిరి టౌన్,

మార్చి 7 ప్రభాతవార్త

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మంగళవారం కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నారా లోకేష్‌తో కలిసి నడిచి ఆయనతోపాటు ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అత్తారు చాంద్‌బాషా మాట్లాడుతూ.. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర, రాష్ట్ర ప్రజలు నీరాజనాలు పడుతున్నారన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ నాయకులు చేస్తున్న రాక్షస పాలనపై ఈ పాదయాత్రలో లోకేష్‌తో మొరపెట్టుకుని ఈ బానిస సంకెళ్ల విముక్తిని కలిగించాలని ప్రజలు కోరుతున్నారన్నారు. తమవంతు బాధ్యతగా ఈ పాదయాత్రలో పాల్గొని ఆయనకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.


పాదయాత్రలో లోకేష్‌తో కలిసి నడుస్తున్న అత్తారు